ప్రతిపక్షాలకు దొరికింది బుక్క
కంకడానికి ప్రాజెక్టు బొక్క
అప్రస్తుత ప్రసంగ కేకల లీడర్లు
ఎంగిలి మెతుకులు కరుచు లీడర్లు

కేసీఆర్ ఒక వేగుచుక్క
హెలికాప్టర్ ప్రయాణమో లెక్కా
బండికి లభించే ఓ తురుపు ముక్క
జీర్ణించుకోలేక అరుచును కుక్క

-నమిలకొండ నాగేశ్వరరావు

91827 77222
హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ 'తెలంగాణ జైత్రయాత్ర'కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

- వట్టిపోయిన వరద కాలువ



శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద వచ్చిన సందర్భంలో నీటిని తరలించేందుకు 1991లో వరద కాలువ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 122 కిలోమీటర్ల పొడవు 22,500 క్యూసెక్కుల నీటి ప్రవాహ సామర్థ్యంతో మొదలుపెట్టిన కాలువ నత్తనడకన సాగుతూ, ఎట్టకేలకు 2007 నాటికి పూర్తయ్యింది. ఎస్సారెస్పీని పట్టించుకునే నాథుడు లేకపోవడంతో వరద కాలువ వట్టిపోయింది. నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల రైతులకు దశాబ్దాల తరబడి సాగునీటి గోస తప్పలేదు.

- జలకళ గలగలలు



స్వరాష్ట్ర సాధన తర్వాత 2017లో ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకాన్ని చేపట్టారు. రూ.1720 కోట్ల వ్యయంతో నిజామాబాద్ జిల్లా ముప్కాల్, జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావుపేట, మల్యాల మండలం రాంపూర్ దగ్గర పంప్‌హౌస్‌లు నిర్మించి వరద కాలువను ఓ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చారు. ఒకప్పుడు చుక్కనీటి జాడ లేని వరద కాలువ నేడు ఏడాది పొడవునా జలకళతో గలగల సవ్వడి వినిపిస్తున్నది.

## అయామ్ టూ... ఇంటెలిజెంట్!



'రాహుల్ గాంధీ గారు... ప్రజలు మీకు అధికారం అప్పగిస్తారని ఎలా అనుకుంటున్నారు?'

**'దేశాన్ని పాలిస్తున్న మోదీ కన్నా నేను తెలివైన వాడిని, అందుకే ప్రజలు మోదీని దించేసి నాకు అధికారం అప్పగిస్తారు.'**

'ఎలా తెలివైన వారు?'

**'మేధావులు ఏ నిర్ణయం త్వరగా తీసుకోరు. పెళ్లి చేసుకోవాలా? వద్దా? అని నేను ఏ నిర్ణయం ఇంకా తీసుకోలేకపోతున్నాను. కాబట్టి నేను మేధావిని.'**

'పీసీసీ అధ్యక్షుడు డబ్బుల సూట్ కేసుతో ఓటు కొనడానికి వెళ్లి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. టికెట్లు అమ్ముకుంటున్నారని గాంధీ భవన్ కోడై కూస్తున్నది. మీ వాళ్లే టికెట్ల అమ్మకాలపై విచారణ జరిపించాలి అని ఈడీకి ఫిర్యాదు చేశారు. మీరేమో చుట్టూ అవినీతి పరులను పెట్టుకొని అవినీతి రహిత పాలన అందిస్తామంటున్నారు.'

**'కిరాతకుడు వాల్మీకిగా మారలేదా? మేమూ అంతే. కిరాతకులను మా పార్టీలో చేర్చుకొని మహోన్నతులుగా మారుస్తాం.'**

'అచ్చం కమలం పార్టీలానే అన్నమాట. ఈడీ, సీబీఐ దాడులు చేసి కేసులు పెడతారు. కమలంలో చేరగానే క్లీన్ చిట్ ఇస్తారు... అంతేనా.'

**'కమలం పార్టీకీ మాకూ చాలా తేడా ఉంది. ఈడీ దాడి తర్వాత వాళ్ళు క్లీన్ చిట్ ఇస్తారు. దాడికి ముందే మేం నిష్కళంకులుగా ప్రకటిస్తాం.'**

'మీ లక్ష్యం?'

**'రాజకీయాల్లో కుటుంబ పాలన అంతం చేయడం.'**

'రాహుల్ గారు బాగా చెప్పారు. మిగిలిన విషయాలు ఎలా ఉన్నా ఈ లక్ష్యం సాధించడంలో మీరు విజయానికి దగ్గరగా ఉన్నారు. 2019 ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష స్థానం కూడా దక్కించుకోకుండా పార్టీని 44 స్థానాలకు పరిమితం చేశారు. అంటే, ఏదో ఒక రోజు మీరు విజయం సాధిస్తారు బాబూ... సాధిస్తారు.'

'మరొక్క ప్రశ్న... మోతీలాల్ నెహ్రూ నుంచి రాహుల్ వరకు వందేండ్లుగా పార్టీని ఒకే కుటుంబం నడిపించడం ప్రపంచంలోనే రికార్డ్... దీనికి మీరేమంటారు?'

**'అవును. మా కుటుంబం మొత్తం కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నది. మా పోరాటం విజయవంతం కావాలని గత ఎన్నికల్లో నారా-నందమూరి కుటుంబ సహాయంతో పోరాడాం. ఈ సారి కూడా ఆ కుటుంబాల మద్దతు మాకే ఉంటుంది. ఉత్తమ్ కుటుంబం, మైనం కుటుంబం, కొండా కుటుంబం... ఇలా అన్ని కుటుంబాల మద్దతుతో మా కుటుంబం పోరాడుతుంది.'**

'ఆంధ్రా అసెంబ్లీలో మీ లక్ష్యం నెరవేరింది... తెలంగాణలో కూడా ఏదో ఒక రోజు మీ లక్ష్యం నెరవేరుతుంది.'

▪ మురళి

# కరుణ చూపని అరుణ

## 'బండ్ల'తో అభివృద్ధి బాట

- గద్వాల నుంచి మూడుసార్లు గెలిచిన డీకే అరుణ
- ఆమె హయాంలో వెనుకబడ్డ నియోజకవర్గం
- కేసీఆర్ పాలనలో మంచిరోజులు వచ్చాయి
- కొత్త జిల్లాగా ఏర్పాటు.. నడిగడ్డపై ప్రగతి పరవళ్లు



ఉమ్మడి రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గానిది దయనీయ పరిస్థితి. ఇక్కడి నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన వాళ్లు అభివృద్ధి చెందారు కానీ గద్వాల మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. ఇక్కడి నుంచి గెలిచిన డీకే అరుణ మంత్రి పదవి చేపట్టారు కానీ నియోజకవర్గ ప్రగతిపై ఏమాత్రం దృష్టి పెట్టలేదు. రెండు నదుల మధ్య ఉన్న ఈ నడిగడ్డ నేల మీద పంటలు ఎండిన దుస్థితికి కారణం గత పాలకులే.

కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే గద్వాలకు మంచి రోజులు వచ్చాయి. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి వేగం పుంజుకున్నది. గద్వాల కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేసింది. రూ.581 కోట్లతో గట్టు ఎత్తిపోతలనుచేపట్టింది. సమృద్ధిగా సాగునీరు అందుతున్నది. అభివృద్ధిలో గద్వాల నెంబర్ వన్‌గా నిలుస్తున్నది.

గద్వాల ఫైల్స్

గద్వాల నియోజకవర్గం నుంచి డీకే అరుణ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. పదేండ్లపాటు ఉమ్మడి రాష్ట్రంలో ఆమె మంత్రిగా పనిచేశారు. ఆమె భర్త డీకే భరతసింహారెడ్డి సైతం గద్వాలకు ఒకసారి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇరవై ఏండ్ల పాటు ఏలిన డీకే దంపతులు నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యం. అక్కడక్కడ రోడ్లు, రెండు కళాశాలల ఏర్పాటు తప్ప చేసిందేమీలేదు. ఇదే సమయంలో గద్వాలకు సాగునీటిని అందించడంలో ఆమె విఫలమయ్యారనే విమర్శలూ ఉన్నాయి. పైగా కృష్ణానది నుంచి నీటిని అక్రమంగా ఆనాటి ఆంధ్రా ప్రాంతానికి తీసుకెళ్లడాన్ని ఆమె అడ్డుకోలేదనే అసంతృప్తి ఇక్కడి ప్రజల్లో బలంగా ఉన్నది.

### రూపురేఖలు మార్చిన కేసీఆర్ సర్కార్

కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక గద్వాల అభివృద్ధిబాట పట్టింది. గద్వాల కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేసింది. దీంతో నియోజకవర్గ ప్రజలకు పాలన చేరువయ్యింది.

రూ.45 కోట్ల వ్యయంతో ప్రభుత్వం సమీకృత కలెక్టరేట్ భవనాన్ని, రూ.28 కోట్లతో జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని నిర్మించింది. ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించడంతో జిల్లా కేంద్రమైన గద్వాల పట్టణం వేగంగా విస్తరిస్తూ అభివృద్ధి చెందుతున్నది. ఇక్కడి ప్రజలు సుదీర్ఘకాలంగా కోరుతున్న మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతున్నది. 300 పడకల ప్రభుత్వ దవాఖాన వచ్చింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గెలిచిన తర్వాత గద్వాల రూపురేఖలే మారిపోయాయి. అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. ప్రభుత్వ విద్య, వైద్యం మెరుగయ్యింది. రూ.581 కోట్లతో ప్రభుత్వం గట్టు ఎత్తిపోతలను చేపట్టింది. నెట్టెంపాడు ద్వారా సమృద్ధిగా సాగునీరు అందుతున్నది. ఇక్కడి రైతన్నలు రెండు పంటలు పండించుకుంటున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తాజాగా ఎన్నికల బరిలో నిలిచారు.



**కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధి పనులు**

- రూ.59 కోట్లు — 300 పడకల దవాఖాన
- రూ.45 కోట్లు — కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం
- రూ.28 కోట్లు — మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా
- రూ.27 కోట్లు — నర్సింగ్ కళాశాల
- రూ.25 కోట్లు — ఆర్వోబీ నిర్మాణం
- రూ.15 కోట్లు — బృందావన్ గార్డెన్
- రూ.10 కోట్లు — పీజీ కళాశాల
- రూ.6 కోట్లు — ఆర్టీసీ బస్టాండ్



### ద లీడర్..



# పల్లె గొంతు తడిపిన సుజలప్రదాత

పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

- కరువు కాలంలో వేల బోర్లు, నీటి ప్లాంట్ల ఏర్పాటు
- ఆడబిడ్డల పెండ్లి, ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం
- యువతకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేత

అన్నా అంటే ఆదుకునే ఆపన్నహస్తుడు.. సౌమ్యుడు, వివాదరహితుడు, ప్రజా శ్రేయస్సు కోరుకునే నాయకుడు.. జనం మనిషి.. సు'జల' దాత.. చిన్నాపెద్ద, ముసలీముతక అనే తేడా లేకుండా సాయం చేస్తున్నారు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి. పైళ్ల ఫౌండేషన్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. భువనగిరితో పాటు ఆలేరు నియోజకవర్గంలోనూ బోర్లు వేయించి, వాటర్ ప్లాంట్లు కట్టించి నీళ్ల మనిషిగా ముద్ర వేసుకున్నారు. అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ జనం గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలు కరువుతో అల్లాడుతుండేవి. తాగడానికి చుక్క నీరు కూడా దొరికేది కాదు. అలాంటి సమయంలో ప్రజలకు మేలు చేయాలని శేఖర్‌రెడ్డి తపించారు. రెండు నియోజకవర్గాల్లో బోర్లు వేయించారు. ఒక్కో గ్రామంలో మూడు, నాలుగు బోర్లు వేయించి నీళ్లు అందించారు. 313 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. అవి ప్రస్తుతం నిరంతరాయంగా నడుస్తున్నాయి. ఇంటింటికీ వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ప్రజల నీటి సమస్యను తీర్చి ఆత్మబంధువు అయ్యారు. ఆయన చేసిన సేవలకుగాను సుజల దాత, నీళ్ల మనిషి అని బిరుదును పొందారు.

### ఆపద్బాంధవుడు..

ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి దయార్ద్ర హృదయుడని చెప్పవచ్చు. ఇతరులు బాధలో ఉంటే చూడలేని మనస్తత్వం. ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఆపదలో ఉంటే సాయం చేసే గుణం ఆయనది. వందల మంది పేదలకు ఆస్పత్రుల్లో ఉచితంగా చికిత్స చేయించారు. కాళ్లు పోయినోళ్లకు, అనాథలు, అప్పుడే పుట్టిన పిల్లలను అన్నివిధాలుగా ఆదుకున్నారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు ఆర్థికంగా అండగా నిలిచారు. ఇప్పటి వరకు 570 కుటుంబాలకు నగదు సాయాన్ని అందించారు. కరోనా సమయంలో ఇంటింటికీ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

### బిజినెస్‌మెన్ టు పొలిటీషియన్

పైళ్ల శేఖర్‌రెడ్డి స్వతహాగా బిజినెస్‌మెన్. ప్రజలకు సేవ చేయాలనే ఆకాంక్షతో రాజకీయాల్లోకి వచ్చారు. పైళ్ల ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత అప్పటి ఉద్యమ సారథి కేసీఆర్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్‌లోకి వచ్చారు. భువనగిరి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018లోనూ గెలిచిన శేఖర్‌రెడ్డి.. హ్యాట్రిక్ విజయం కోసం తాజా ఎన్నికల బరిలో నిలిచారు. ప్రజల ఆశీర్వాదంతో గెలుపు ఖాయమనే ధీమాతో ఉన్నారు.



### యువతకు డ్రైవింగ్ లైసెన్స్‌లు..

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి యువతకు తన సొంత డబ్బులతో టూ వీలర్, త్రీ వీలర్, ఫోర్ వీలర్, హెవీ డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించారు. ఇందుకోసం తన క్యాంప్ ఆఫీసులో ప్రత్యేకంగా కొందరిని నియమించారు. అవసరం ఉన్నోళ్లు దరఖాస్తులు తీసుకొని వస్తే మిగతా ప్రక్రియ క్యాంప్ ఆఫీసు చూసుకుంటుంది. ఈ మేళాకు యువత నుంచి అపూర్వ స్పందన లభించింది. 12వేల మందికి ఉచితంగా లైసెన్స్‌లు ఇప్పించారు.

### సామాన్యుల మాట



## కానలో సింగిడి.. దండారీ సందడి..

ఆదివాసుల సంక్షేమం, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఆదివాసుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించింది. సమ్మక్క-సారక్క, నాగోబా, జంగూబాయి జాతరలను అధికారికంగా నిర్వహిస్తున్నది. ఆదిలాబాద్ జిల్లాలో దీపావళి పండుగ సమయంలో ఆదివాసులు వైభవంగా జరుపుకొనే దండారీ వేడుకలకు ఆర్థికసాయం అందిస్తున్నది. అంతేగాకుండా హైదరాబాద్‌లో రూ.20 కోట్లతో ఆత్మగౌరవ భవనాలు నిర్మించింది.

- గంధం రమణ, నాయక్‌పోడ్ సేవా సంఘం, ప్రధాన కార్యదర్శి